క్లుప్తంగా

పరిశుభ్రమైన చేతులతోనే ఆరోగ్యం



చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

యలమంచిలి: అపరిశుభ్ర చేతులతో ఆహారాన్ని తీసుకొని రోగాలను ఒంట్లోకి ఆహ్వానించొద్దని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహ్మద్ హసీనా కోరారు. పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం చించినాడ, ఆర్యపేట గ్రామాల్లో నిర్వహించిన స్వచ్ఛతోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ ఆహారాన్ని తీసుకునే ముందు మల, మూత్ర విసర్జన తరువాత తప్పనిసరిగా చేతులను సబ్బుతో కడుక్కోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మేడిది విజయ జ్ఞానమణి, దంగేటి రాజమణి అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



మొక్కలు నాటుతున్న విద్యార్థులు, అధ్యాపకులు

పెనుగొండ: మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు అన్నారు. మంగళవారం ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ జాతీయ సేవా పథకం సూచనలతో పెనుగొండ ఎస్వీకేపీలో ఏకో క్లబ్, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ కె.శ్రీలక్ష్మీ, ఎన్ఎస్ఎస్ అధికారులు టి.దివాకర్, ఆర్ఎన్ శ్రీనివాస్, పి.మీరయ్య పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛతా హీ సేవ



సీతారామపురంలో రాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: కాలుష్యంతో పర్యావరణం దెబ్బతింటోందని, కాలుష్యం నియంత్రణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. మంగళవారం సీతారామపురం సౌత్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మానవహారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజుల పాటు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోని, ఎంపీడీవో కె.వీరభద్రరావు, గ్రామ సర్పంచ్ దొండపాటి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి స్కూల్ గేమ్స్ ఎంపికలు

వీరవాసరం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19, 20 తేదీల్లో వీరవాసరం అండర్-14, అండర్-17 బాల బాలికల మండల స్థాయి ఆటల పోటీల ఎంపికలు ఎంఆర్‌కే జెడ్పీ హైస్కూల్ వీరవాసరం క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తారని హెచ్ఎం జె.శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. వివరాల కు వీరవాసరం మండల కో-ఆర్డినేటర్ పూడి శ్రీనివాస్ 80962 75278, బీవీ శ్రీనివాస్ 73967 36187ను సంప్రదించాలని కోరారు.

నలుగురిపై అట్రాసిటీ కేసు

కాళ్ల: జువ్వలపాలెంలో సోమవారం రాత్రి గణేశ్ నిమజ్జనం సందర్భంగా తలెత్తిన ఘటనకు సంబంధించి నలుగురు వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు కాళ్ల ఎస్సై ఎస్.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతియుత వాతావరణం ఉండే విధంగా ముందస్తుగా చర్యల్లో భాగంగా నాలుగు రోజుల పాటు పోలీసు పికెట్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. బాధితుణ్ణి పరామర్శించిన దళిత సంఘాల నేతలు జువ్వలపాలెం ఘటనలో బాధితుడైన కాళ్లకూరు గ్రామానికి చెందిన ఈదా యాకోబును దళిత సంఘాల నేతలు మంగళవారం పరామర్శించారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కోనా జోసెఫ్, ఎస్సీ,ఎస్టీ, బీసీ బహుజన సమాఖ్య జిల్లా కార్యదర్శి గుడిసె అనిల్‌కుమార్, రాజ్‌కుమార్ ఉన్నారు.

పేదల సొంతింటికి పీఎం ఆవాస్ యోజన

భీమవరం: పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ప్రారంభిస్తున్నట్లు కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. మంగళవారం భీమవరం పట్టణానికి చెందిన విస్సాకోడేరు లే అవుట్‌లో జగనన్న కాలనీలో నిర్మించిన ఇంటిని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపల్, హౌసింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రక్త హీనత నివారణకు ఆల్బెండజోల్



విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న అధ్యాపకులు

పెనుగొండ: రక్త హీనత నివారణకు 19 ఏళ్ల లోపు వారు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సిద్ధాంతం సర్పంచ్ చింతపల్లి గనిరాజు(చంటి)అన్నారు. మంగళవారం జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవం సందర్భంగా సిద్ధాంతంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈవో పి రామకృష్ణ, ఎంపీటీసీ గుత్తుల సత్యవతి, పంచాయతీ సభ్యులు అడ్డాల మహాలక్ష్మీ, ఎంపీహెచ్ఈవో ఏఎస్ భృంగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు కేవీఎస్వీ ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇలపర్రులో

జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవం ఇలపర్రులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు దండు పద్మావతి, మాజీ సర్పంచ్ కేతా సత్తిబాబు, ఉప సర్పంచ్ పిల్లి దుర్గారావు, ప్రధానోపాధ్యాయుడు దొమ్మేటి రాంబాబు, ఎస్ఎంసీ చైర్మన్ చికిలి కృష్ణబాబు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొల్లు సెంట్రల్: నులి పురుగులు కలుషిత ఆహారం, నీటి ద్వారా శరీరంలోకి వెళ్లి శరీర పోషకాలను హరిస్తాయని తద్వారా మనిషిలో రక్తహీనత, పౌష్టికాహార లోపం వంటివి మొదలవుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ డీ వార్మింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏఎన్ఎం వెంకటలక్ష్మి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం రామకృష్ణ, వి విజయ లక్ష్మీ, హెల్త్ కేర్ కన్వీనర్ పి జ్యోత్స్న, డి రాణి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక జీవీఎస్వీఆర్ఎం పాఠశాలలో

స్థానిక జీవీఎస్వీఆర్ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులి పురుగుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఏఎన్ఎం రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ పిల్లలకు కడుపులో నులి పురుగులు ఉండడం వలన రక్తహీనత కలిగి నీరసంగా ఉంటారన్నారు. అనంతరం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీప్రసాద్, ఆశా వర్కర్లు జానకి, సునీతలు పాల్గొన్నారు.

నేడు జాబ్ మేళా

పాలకొల్లు సెంట్రల్: స్థానిక చాంబర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఈ నెల 18న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ కేవీ నరసింహారావు అన్నారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి కళాశాల ఆవరణలో వికాస ప్లేస్మెంట్ అండ్ సర్వీస్, కాకినాడ వారి ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీల్లో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ఈ ఉద్యోగాలకు ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లమో బిఎస్సీ, బీటెక్, బయో టెక్నాలజీ, మైక్రో బయాలజీలలో ఉత్తీర్ణులైన 30 సంవత్సరాల లోపు స్త్రీ, పురుష అభ్యర్థులు అర్హులన్నారు. నెలకు రూ.12 నుంచి రూ.18 వేల వరకూ జీతం ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు బుధవారం చాంబర్ కళాశాల నందు ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలను తీసుకురావాలన్నారు. పూర్తి వివరాలకు 98497 12739 నెంబర్లో సంప్రదించాలన్నారు. కళాశాల సెక్రటరీ కె.రామరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

పెనుగొండ: భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు రామన్నపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో, ఆచంటలో నాగ సుబ్బారావు ఆధ్వర్యంలో, యలమంచిలి మండలం అడవిపాలెంలో నిర్వహించారు. పాలకొల్లులోని క్షీరారామలింగేశ్వర ఆలయంలో మోడీ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పౌష్టికాహార మాసోత్సవాలు

పెనుగొండ: ములపర్రులో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార ఆవశ్యకతను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.రూతు కుమారి వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ వెంకటలక్ష్మి, ఏఎన్ఎం జి.సరళ, టి.నాగు, కె.అంబేడ్కర్, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రగ్గుల పంపిణీ

భీమవరం: పట్టణంలోని లెప్రసీ కాలనీలో మంగళవారం 126 మంది లెప్రసీ వ్యాధిగ్రస్తులకు మంగళవారం వేగేశ్న రవి ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ చేశారు. వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు



ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: మొక్కల పెరుగుదలకు అవసరమైన పోషకాలు, భూమిని సారవంతంగా ఎలా తయారు చేసుకోవాలి తదితర విషయాలపై ఉండి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త వినయలక్ష్మి రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని చిట్టవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. భీమవరం జోన్ కో-ఆర్డినేటర్ వీరాస్వామి మాట్లాడుతూ వరిలో వేసే దేశీయ రకాల విత్తనాలు, మార్కెటింగ్ గురించి వివరించారు. కార్యక్రమంలో ఉండి కేవీకే సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పెనుగొండ: వడలిలో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



పాలకొల్లు అర్బన్: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో

పాలకొల్లు అర్బన్: మండలంలోని దిగమర్రు, కొత్తపేట, పెద మామిడిపల్లి గ్రామాల్లో మంగళవారం స్వచ్ఛత సేవా పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు పాల్గొని పాఠశాలల ఆవరణల్లో మొక్కలు నాటారు. ఇల్లు, పాఠశాలను పరిశుభ్రంగా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో ర్యాలీ, మానవహారం నిర్వహించి స్వచ్ఛత సేవా కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్‌లు రాపాక నగేష్ కరుణాకర్, కవురు భారతి, యాండ్ర లక్ష్మీ శైలజ, ఉప సర్పంచ్ కొండేటి మల్లికార్జునరావు, కార్యదర్శి ఓదూరి సూర్య ప్రకాశరావు (రాజా), పాఠశాల హెచ్ఎం షేక్ పీర్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

పెనుగొండ: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆచంట ఎంపీడీవో పి.నరసింహ ప్రసాద్ అన్నారు. గ్రామ స్వచ్ఛతా హి సేవ పక్షోత్సవంలో భాగంగా మంగళవారం ఆచంటలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, అధికారులతో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, ఎంఈవోలు, కార్యదర్శి జి.నాగబాబుల పాల్గొన్నారు.

వడలిలో

వడలిలో స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ఎస్.శ్రీనివాసదొర పాల్గొని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. అక్టోబరు 2వ తేదీ వరకూ గ్రామాల్లో కార్యక్రమం నిర్వహిస్తామని వివరించారు. అనంతరం వడలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సీఎస్వీ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



సదస్సులో మాట్లాడుతున్న ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు

పాలకొల్లు అర్బన్: ఆడపిల్ల చదువుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు అన్నారు. పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామ సచివాలయ ఆవరణలో ఆడపిల్లను చదివిద్దాం-ఆడపిల్లను బతకనిద్దాం కార్యక్రమంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతీ విద్యార్థి పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. అలాగే స్వచ్ఛత సేవా కార్యక్రమం ప్రాధాన్యతను తెలియజేశారు. సీడీపీవో సీహెచ్ ఇందిర మాట్లాడుతూ ఆడ పిల్లలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. దీని వలన రక్తహీనత సమస్యలు దూరమవుతాయన్నారు. డీ వార్మింగ్ డే సందర్భంగా విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. దీని వలన విద్యార్థుల్లో నులి పురుగులు శాశ్వతంగా నిర్మూలించబడతాయన్నారు. గ్రామ సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, ఎంఈవో ఆర్ఎస్ఎస్ గంగాధరశర్మ, సచివాలయ కార్యదర్శి శివరామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పులఖండం సత్యవేణి, ఎస్.మంగ, హెచ్ఎం ఎస్.రామచంద్రమూర్తి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా విశ్వకర్మ జయంతి



పెనుగొండ: సిద్ధాంతంలో గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



పాలకొల్లు అర్బన్: వీర బ్రహ్మేంద్రస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

పెనుగొండ: సిద్ధాంతం శ్రీ కామాక్షీ, గాయత్రీ విశ్వకర్మ విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని వేడుకగా నిర్వహించారు. మంగళవారం విశ్వకర్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ప్రత్యేక వెండి రథంపై గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవం అనంతరం భారీ అన్న సమారాధన చేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు వింజవరపు సూర్య భాస్కరరావు, కార్యదర్శి కీళ్ల భద్రయ్య, మహిళలు పాల్గొన్నారు.

కామాక్షీ దేవి ఆలయంలో

పెనుగొండ శ్రీకామాక్షీ దేవి ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతీ ఏటా విశ్వకర్మ జయంతిని పెనుగొండలో అత్యంత వైభవంగా నిర్వహిస్తూ ఐక్యతను చాటి చెబుతున్నట్లు సంఘ అధ్యక్షుడు ఉప్పనాపల్లి అప్పారావు (కాసులు) అన్నారు. కార్యక్రమంలో చెల్లూరు ఏసు, వరద ఆదిశేషు, రామోజి బాబు, రామోజు కిషోర్, మార్న ప్రసాద్, మునుభర్తి శివ, మండ ప్రసాద్, అరటికట్ల శ్రీనివాస ప్రభు, ముదపాక శ్రీను, అనుపోజు అంజిబాబు, ముక్కాల శ్రీను, మహేశ్వరపు వీర బ్రహ్మంలు పాల్గొన్నారు.

దగ్గులూరులో

పాలకొల్లు అర్బన్: మండలంలోని దగ్గులూరులో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా స్వామి వారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు గోడి దానయ్య, పెదగాడి నాగభూషణ శాస్త్రి, లక్కోజు శ్రీను, చల్లా చంటి, పూడి భోగలింగం, భక్కపాటి భద్రం, నేదునూరి సత్తిబాబు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాలకొల్లు సెంట్రల్: స్థానిక వీరావారి వీధిలో కొలువైన శ్రీచక్ర సమేత కంచి కామాక్షీదేవి, శ్రీ విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయం, సాయి గాయత్రి ఆలయం చిత్రావి చెరువుగట్టు నందు శ్రీమద్విరాట్ విశ్వకర్మ జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆలయంలో పాలకొల్లు పట్టణ, మండల విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మకు పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ధవళేశ్వరపు పాపాచారి, కడియం మురళి, లక్కోజు సతీష్, గొన్నాబత్తుల రవి కుమార్, ద్వారపూడి సునీల్ దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వింజరపు శంకరం, సెక్రటరీ గురజాపు శాస్త్రి, ట్రెజరర్ కర్రి మురళీకృష్ణ, సభ్యులు నాగులకొండ సదానందాచారి, గొన్నాబత్తుల సత్యనారాయణ, ముదపాక రాజా, తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లు సెంట్రల్: ఊరేగింపులో పాల్గొన్న సంఘ సభ్యులు

నేత్ర సమస్యలపై అవగాహన సదస్సు



నేత్ర సమస్యలను విద్యార్థులకు వివరిస్తున్న వెంకట రమణ

పాలకొల్లు సెంట్రల్: విద్యార్థులు ఇటీవల ఎక్కువగా కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఎక్కువ సమయం వాటికే కేటాయిస్తున్నారని తద్వారా కంటి సమస్యలు పెరుగుతున్నాయని అంతర్జాతీయ నేత్ర వైద్య నిపుణుడు, వరల్డ్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ వెంకటరమణ అన్నారు. మంగళవారం స్థానిక మాంటిస్సోరి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నేత్ర సమస్యలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఎక్కువ సమయం మొబైల్స్, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లకు కేటాయించడం వలన కంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. నేడు చిన్న వయస్సులోనే పిల్లలకు కళ్లజోళ్లు పడుతున్నాయని సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే కంటి సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కేవీ కృష్ణవర్మ, ప్రిన్సిపాల్ ఎస్‌పీఎస్ ప్రకాష్, ఎ.కీర్తన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దళిత వాడలను అభివృద్ధి చేయాలి



అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

భీమవరం: రాష్ట్రంలో అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించేలా దళిత వాడలను అభివృద్ధి చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ అన్నారు. భీమవరంలో మంగళవారం మాల మహానాడు జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా దళితవాడలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా దళితవాడల్లో డ్రైనేజీలు, రోడ్లు, మంచినీటి సౌకర్యం కమ్యూనిటీ హాల్స్ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పూర్తిగా ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలని పుష్పరాజ్ అన్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నేతల సువర్ణరాజు, జిల్లా అధ్యక్షుడు ఇంటి సుందర్ కుమార్, నేతలు సాల్మన్‌రాజు, దాసరి చిరంజీవి, పిట్టా వినోద్ కుమార్ పాల్గొన్నారు.

నిబంధనల మేరకే డ్రెయిన్ నిర్మాణం



డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ, డీఈ, ఏఈలు

ఆకివీడు: పక్కా డ్రెయిన్ నిర్మాణంలో అవకతవకలు చోటు చేసుకున్నాయని, సక్రమంగా నిర్మించలేదని లోకాయుక్తకు అందిన ఫిర్యాదు మేరకు ఉమ్మడి జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎన్‌వీవీ సత్యనారాయణ మంగళవారం విచారణ చేశారు. మండలంలోని సిద్ధాపురం గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం పథకం ద్వారా మంజూరు అయిన రూ.14 లక్షలతో హరిజనపేటలోని 2,3 వార్డుల్లో పక్కా డ్రెయినేజీని నిర్మించారు. నిర్మాణ పనుల్లో అవకతవకలున్నాయని, ఎత్తుగా నిర్మించారని, ఉపయోగకరంగా లేదని గ్రామానికి చెందిన కూటమి నాయకుడు నున్న బలరాముడు లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. గతంలో ఇదే డ్రెయిన్‌పై పలు ఫిర్యాదులు అందగా మండల, డివిజన్ స్థాయి అధికారులు పరిశీలించారు. అవకతవకల్ని బయటపెట్టడంలేదని ఆయన లోకాయుక్తకు ఫిర్యాదు చేయడతో ఉమ్మడి జిల్లా ఆర్ డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎన్‌వీవీ సత్యనారాయణ, క్వాలిటీ కంట్రోల్ డీఈ,ఆర్‌డబ్ల్యూస్ ఈఈ, డీఈఈ, ఏఈఈలు గ్రామంలోని నిర్మించిన డ్రెయిన్‌ను పరిశీలించారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు నాణ్యత ప్రమాణాల్ని పరిశీలించారు. ప్రజల సమక్షంలోనే నాణ్యత ప్రమాణాలు భేష్‌గా ఉన్నాయని అధికారులు ప్రకటించారు. రోడ్డు లెవెల్ కంటే డ్రెయిన్ గోడలు ఎత్తుగా నిర్మించడం వల్ల మురుగు నీరు పంట కాలువలోకి చొచ్చుకెళ్లకుండా ఉంటుందని తెలిపారు. డ్రెయిన్ నిర్మాణం వల్ల ఇబ్బందులున్నాయా అని అక్కడున్న ప్రజల్ని ప్రశ్నించగా వర్షం నీరు రోడ్డుపై నిలుస్తోందని, డ్రెయినేజీలో మురుగు నీరు సక్రమంగానే వెళుతోందని తెలిపారు. డ్రెయిన్ నిర్మాణం తరువాతే రోడ్డు నిర్మించాల్సి ఉందని, ఆ ప్రకారంగా రోడ్డు నిర్మాణానికి మండల గ్రాంటు మంజూరైనట్టు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు భూపతిరాజు బుజ్జిరాజు అధికారులకు వివరించారు. రోడ్డు నిర్మాణం పూర్తి అయితే డ్రెయినేజీ ఉపయోగం మరింత పెరుగుతుందని చెప్పారు. ఇదే విషయాన్ని గ్రామస్తులుకూడా అధికారులకు తెలియజేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ వెంట ఈఈ బీ.వీ. నాగేశ్వరరావు, డీఈఈ ధనానంద్, క్వాలిటీ కంట్రోల్ ఏలూరు డీఈఈ వెంకటేశ్వరరావు, ఏఈ సత్యనారాయణ, గిరి, మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ పార్వతి, ఈఓపీఆర్డీ సుబ్బారావు, కార్యదర్శి సతీష్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

విష్ణు కళాశాలలో అంతర్జాతీయ ప్రోగ్రాం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ సుచితోరీ

భీమవరం: ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల తగ్గింపు, శక్తి వనరుల సమర్థవంతమైన వినియోగానికి ఎంతో ప్రాధాన్యత ఉందని ఇటువంటి పరిస్థితుల్లో ఉష్ణశక్తి నిల్వ, మార్పిడి కీలకమైన సాంకేతికగా ఉద్భవించిందని జపాన్ యూనివర్శిటీ ప్రొఫెసర్ సుచితోరీ అన్నారు. భీమవరం విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ థర్మల్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రొడక్షన్, స్టోరేజ్ అండ్ ట్రాన్స్‌ఫర్ అనే అంశంపై ఐదు రోజుల అంతర్జాతీయ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ మంగం వేణు మాట్లాడుతూ ఆధునిక థర్మల్ ఎనర్జీ సిస్టమ్స్‌పై ఉన్నత స్థాయి పరిజ్ఞానం ఫ్యాకల్టీకి అందించడం, పరిశోధనల కోసం ప్రపంచ స్థాయి నిపుణుల సూచనలు స్వీకరించడం, పరిశోధనల్లో భాగస్వాములను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సాయి సుధీర్, అనిల్ కుమార్, కార్తీక్ బాల సుబ్రమణియన్, టి.కార్తికేయశర్మ, ఎల్.నిహాంత్, తదితరులు పాల్గొన్నారు.

కారుమూరి పరామర్శ

తణుకు టౌన్: తణుకు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులుగా వ్యవహరిస్తున్న తూర్పు గోదావరి జిల్లా పెరవలికి చెందిన జక్కంశెట్టి సత్య రాజేంద్రప్రసాద్‌ను మంగళవారం మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకోవడంతో పాటు రాజేంద్రప్రసాద్‌కు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.